





# వైయస్సార్‌సీపీ
# సామాజిక న్యాయ భేరి!



## మే 26 నుంచి
## మే 29 వరకు



## ఈ యాత్ర ఎందుకు?

- రాష్ట్ర మంత్రి వర్గంలోని 25 మంది మంత్రుల్లో ఏకంగా 17 మంది... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక వర్గాల వారు. ఇంతటి సామాజిక న్యాయం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదు.

- మంత్రిమండలిలో మాత్రమే కాక... గ్రామ స్థాయిలో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల నియామకాల మొదలు, శాసన సభ, మండలి స్పీకర్ వరకు... వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులు మొదలు– రాజ్య సభ సభ్యుల ఎంపిక వరకు... కార్పొరేషన్ల నామినేటెడ్ నియామకాల మొదలు ఆలయ బోర్డుల వరకు... ఎక్కడ చూసినా, చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా... దేశంలో ఏ రాష్ట్రంలో కనీ వినీ ఎరుగని విధంగా... బలహీన వర్గాలకు, పేద కులాలకు... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాధికారంలో వాటా ఇచ్చిన ప్రభుత్వం మనది.

- అలాంటి మన ప్రభుత్వం.. చేసిన, చేస్తున్న మంచి కనిపించకుండా ఏదో ఒక బురదను ప్రతిపక్ష తెలుగుదేశం, దానితోపాటు దానికి భజన చేసే పక్షాలు, పత్రికలు, చానళ్ళు ఒక ఉద్యమంగా పెట్టుకున్నాయి.

- ఇలా మన ప్రభుత్వం మీద అక్కసు వెళ్లగక్కేవారంతా ఒకే వర్గం వారు. మన ప్రభుత్వం మాత్రం వందల కులాల ప్రతినిధి. ఈ విషయాన్ని ప్రజలకు బలంగా తెలియజేయాలి.

- రాష్ట్ర చరిత్రలోనే కాకుండా, దేశ చరిత్రలో ఏ ఒక్క రాష్ట్రంలోనూ జరగనంత సామాజిక న్యాయం జగన్‌గారి వల్ల, జగన్‌గారి చేత, పేద వర్గాలన్నింటి కోసం జరిగింది. 1) ఆర్థికంగా 2) రాజకీయ సాధికారత పరంగా 3) సామాజిక హోదా పరంగా 4) విద్యాపరంగా(ఇంగ్లీష్ మీడియం)... ఈ నాలుగు రంగాల్లో... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు మేలు చేసిన ప్రభుత్వంగా... చేసిన మేలును ప్రజలందరికీ విన్నవించటానికి... ఈ మూడేళ్ళ సందర్భంలో; రెండో విడత మంత్రిమండలి పునర్ వ్యవస్థీకరణ

పూర్తి అయిన నేపథ్యంలో... జగన్‌గారి పాలనలో జరిగిన సామాజిక న్యాయాన్ని అందరికీ మరోసారి తెలియజేస్తూ యాత్ర ముందుకు సాగుతుంది.

- ఒక్క మాటలో చెప్పాలంటే... సామాజిక న్యాయం కోసం బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు, జ్యోతిబా పూలేగారు, జగ్జీవన్‌రాంగారు, మౌలానా ఆజాద్‌గారు, కొమరం భీమ్‌గారు... వీరు కోరుకున్న సమాజం దిశగా ఈ మూడేళ్లలోనే... జగన్‌గారి ప్రభుత్వం ఎంత గొప్పగా సామాజిక న్యాయం చేసిందో ప్రతి ఒక్కరికీ తెలియజేసేలా ఈ యాత్ర ఉంటుంది.

- గతంలో మా కులానికి ఏ పదవీ దక్కలేదన్న సామాజిక వర్గాలకు... మన ప్రభుత్వంలో తొలిసారిగా కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల పదవుల్లో వాటా దక్కింది. ఎక్కడో ఎందుకు, చంద్రబాబు గెస్ట్‌హౌస్ ఉన్న విజయవాడలో నగర మేయర్‌గా గతంలో ఎన్నడూ ఊహించని కులాలకు స్థానం ఇచ్చినది కూడా జగన్‌గారే.

- కుల వ్యవస్థలో దెబ్బతినిపోయిన బడుగు, బలహీన వర్గాలకు... ఏదో ఒక స్కీం పెట్టాం అని గొప్పగా చెప్పుకున్న గత ప్రభుత్వాలను వారంతా తిరస్కరించారు.

- ఇప్పుడు... వారి ఆర్తిని, వారి ఆలోచనల్ని, వారి ఆకాంక్షల్ని గుర్తించి గౌరవిస్తున్న ప్రభుత్వంగా... జగన్‌గారి ప్రభుత్వం ఎన్నెన్ని ముందడుగులు వేసిందో వివరించేందుకే ఈ యాత్ర. అందుకోసమే ఈ సామాజిక న్యాయ జయ భేరి!

- అన్ని వర్గాల వారినీ మోసం చేసిన కేటుగాళ్ళ బృందం మరోసారి రాష్ట్రంలో నలుమూలలా అబద్ధాన్ని, మోసాన్ని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న మీదట... మీ ప్రభుత్వం ఏం చేసింది... మీ సామాజిక వర్గాల వారిని ఇంతకు ముందు, గత పాలకుడు ఏనాడైనా మనుషులుగా గుర్తించాడా అని అడిగేందుకు... ప్రజలను ఆలోచింపజేసేందుకు ఈ యాత్ర! అందుకోసమే ఈ సామాజిక న్యాయ విజయ భేరి!

- బీదసాదల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్న పాలనమీద రాళ్ళు వేయటానికి అలవాటుపడిన ప్రతిపక్షం నోరు మూయించేందుకు మంచి చేసిన ప్రభుత్వం చేస్తున్న యాత్ర ఇది... మోగిస్తున్న సమర భేరి ఇది.



## ఈ యాత్రలో ఎవరు పాల్గొంటారు?

రాష్ట్ర మంత్రి వర్గంలో... ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మంత్రులంతా కలిసి ఈ బస్సు యాత్రలో పాల్గొంటారు. వీరితోపాటు ప్రాంతీయ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఎంపీ కూడా పాల్గొంటారు. స్థానిక సంస్థల ప్రతినిధులు కూడా ఇందులో పాల్గొంటారు.

వీరు కాక, మండల సర్పంచుల నుంచి రాజ్య సభ సభ్యుల వరకు– ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరుడు, సోదరి వారి వారి ప్రాంతాల్లో ఈ యాత్రలో పాల్గొంటారు.

వీరు మాత్రమే కాకుండా... జగన్‌గారు ఈ మూడేళ్ళలో నియమించిన ప్రతి నియామక పదవిలో ఉన్నవారు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు... ఇలా ప్రతి ఒక్కరూ వారి వారి ప్రాంతాల్లో ఇందులో పాల్గొంటారు.

## యాత్ర ఎక్కడ ప్రారంభం?

యాత్ర శ్రీకాకుళంలో ప్రారంభమై అనంతపురంలో ముగుస్తుంది.

## బహిరంగ సభలు ఎక్కడ?

మొత్తం నాలుగు రోజుల యాత్రలో నాలుగు బహిరంగ సభలు ఉంటాయి.

**1) విజయనగరం 2) రాజమండ్రి 3) నరసరావుపేట 4) అనంతపురం.**

# సామాజిక న్యాయ చరిత్రలో సరికొత్త అధ్యాయం...

**మూడేళ్ల పాలనలో... ఏపీ రాష్ట్ర చరిత్రలోగానీ, బహుశా దేశ చరిత్రలోగానీ ఏ ఒక్క ప్రభుత్వంలోనూ కనిపించనంతటి సామాజిక ఆర్థిక రాజకీయ విద్యా న్యాయాలు జగన్‌గారి ప్రభుత్వంలో జరిగాయి.**

**1)** మంత్రి మండలిని తీసుకుంటే... మొదటి విడత 56 శాతం, రెండో విడతలో 70 శాతం మంత్రిమండలి పదవులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు దక్కాయి.

- జూన్ 8, 2019న తొలిసారిగా 25 మందితో ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో 14 పదవులు (56 శాతం) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించి సామాజిక విప్లవాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు. ఓసీ వర్గాలకు 11 పదవులు(44%) ఇచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఈ స్థాయిలో మంత్రివర్గంలో ఏనాడూ స్థానం కల్పించలేదు. ఇది సామాజిక న్యాయం పరంగా ఒక విప్లవం.
- అలాగే, తొలి మంత్రివర్గంలో ఐదుగురికి డిప్యూటీ సీఎం పదవులు ఇస్తే.. నాలుగు (80%) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే అవకాశం కల్పించారు. ఎస్సీ మహిళ మేకతోటి సుచరితకు హోంమంత్రిగా అవకాశమిచ్చారు. దేశ చరిత్రలో రాష్ట్ర హోంమంత్రిగా ఎస్సీ మహిళను నియమించడం అదే ప్రథమం.
- ఈ ఏడాది ఏప్రిల్ 11న చేపట్టిన మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలో 25 మందితో కూడిన మంత్రివర్గంలో ఏకంగా 17 పదవులను (70%) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే అవకాశం కల్పించడం ద్వారా సరికొత్త మరో ముందడుగు తానే వేసి సామాజిక మహావిప్లవాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు. అందులో బీసీ, మైనార్టీలకు 11 పదవులు ఇచ్చారు.
- శాసనసభ స్పీకర్‌గా బీసీ వర్గానికి చెందిన తమ్మినేని సీతారాంకు అవకాశం ఇచ్చారు. శాసన మండలి ఛైర్మన్‌గా ఎస్సీ వర్గానికి చెందిన కొయ్యే మోషేన్‌రాజుకు, మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా మైనార్టీ మహిళ జకియా ఖానంకు అవకాశం కల్పించారు. రాష్ట్ర చరిత్రలో మండలి ఛైర్మన్‌గా ఎస్సీ, డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా మైనార్టీ మహిళను నియమించడం ఇదే తొలిసారి.



## మాటల్లో కాదు.. చేతల్లో..

పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అత్యధిక ప్రాతినిధ్యం ఇస్తే తద్వారా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు అట్టడుగు వర్గాలకు చేరతాయని, ఇది ఆయా వర్గాల అభ్యున్నతికి, పేదరిక నిర్మూలనకు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతలకు బాటలు వేస్తుందన్నది సీఎం జగన్‌గారి విశ్వాసం.

- మండలిలో వైఎస్సార్‌సీపీకి 32 మంది సభ్యులుంటే, అందులో 18 మంది (56.25 శాతం) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే ఇచ్చి... అత్యున్నత స్థానాల్లో వారిని కూర్చోబెట్టి , వారికి గొప్పగా వాటా ఇచ్చారు.
- పరిషత్ ఎన్నికల్లో 13 జిల్లా పరిషత్‌లను వైఎస్సార్‌సీపీ దక్కించుకుంది. జడ్పీ చైర్‌పర్సన్ పదవుల్లో తొమ్మిది (70%) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే కేటాయించారు.
- మండల పరిషత్ ఎన్నికల్లో 648 మండలాలకు గాను వైఎస్సార్‌సీపీ 635 మండల పరిషత్ అధ్యక్ష పదవులను దక్కించుకోగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 67% పదవులను కేటాయించారు.
- 13 కార్పొరేషన్లలో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేసింది. 7 చోట్ల మేయర్ పదవులు బీసీలకు ఇచ్చారు. మేయర్ పదవుల్లో 92% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికే ఇచ్చారు. 87 మున్సిపాల్టీల్లో 84 మున్సిపాల్టీలను వైఎస్సార్‌సీపీ సొంతం చేసుకోగా చైర్‌పర్సన్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 73% ఇచ్చారు.
- నామినేటెడ్ పదవులు, నామినేటెడ్ పనుల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసి అమలు చేసిన తొలి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ సర్కారే. అందులోనూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిన మొదటి ప్రభుత్వం వైఎస్ జగన్ గారిదే!

- రాష్ట్రంలో 196 వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ(ఏఎంసీ) చైర్మన్ పదవుల్లో 76 అంటే 39 శాతం బీసీలకు ఇచ్చారు. మొత్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 60%పదవులు ఇచ్చారు. ఈ పదవుల్లో 50 శాతం అక్కచెల్లెమ్మలకు రిజర్వ్ చేసి ఇచ్చిన తొలి ప్రభుత్వం కూడా మన జగనన్న ప్రభుత్వమే.
- వివిధ ప్రభుత్వ కార్పొరేషన్‌లలో 137 చైర్మన్ పదవుల్లో 53 (39%) బీసీలకు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మొత్తం 58% పదవులు ఇచ్చారు. బీసీలకు ప్రత్యేకంగా 56 కార్పొరేషన్‌లు, ఎస్సీలకు 3 కార్పొరేషన్‌లు, ఎస్టీలకు ఒక కార్పొరేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.
- 137 కార్పొరేషన్‌లకు సంబంధించి మొత్తం 484 డైరెక్టర్ పదవుల్లో 201 బీసీలకు (42%) ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మొత్తం 58% డైరెక్టర్ పదవులు ఇచ్చారు. 56 ప్రత్యేక బీసీ కార్పొరేషన్‌లు, 3 ఎస్సీ కార్పొరేషన్‌లు, ఒక ఎస్టీ కార్పొరేషన్‌లలో 684 డైరెక్టర్ పదవులన్నీ ఆ వర్గాల వారికే ఇచ్చారు.
- 139 బీసీ కులాలకు సంబంధించి కొత్తగా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన తొలి ప్రభుత్వం మనది.
- శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్‌ను నియమించిన ప్రభుత్వం మనది.
- నామినేటెడ్ పదవులు, నామినేషన్ విధానంలో ఇచ్చే కాంట్రాక్ట్ పనుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తొలి ప్రభుత్వం మనది.
- అవే నామినేటెడ్ పదవులు, నామినేషన్ విధానంలో ఇచ్చే కాంట్రాక్ట్ పనుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు 50 శాతం పదవులు ఇచ్చిన మొట్టమొదటి ప్రభుత్వం కూడా మనది.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారికి మినీ ట్రక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం.
- బీసీలకు ఇప్పటి వరకు రెగ్యులర్, ఔట్ సోర్సింగ్‌తో కలిపి మొత్తం 2,61,571 ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం కూడా జగనన్న ప్రభుత్వం.

**బాబు గారి క్లాస్ - బిజినెస్ క్లాస్..**

**చంద్రబాబుకు బీసీలంటే బాబు గారి క్లాస్-బిజినెస్ క్లాస్ అని అర్థం. తన క్లాసు వారికి మేలు చేస్తే.. అదేదో బీసీలకు మేలు చేసినట్లు బిల్డప్‌లు ఇస్తారు.**



**2)** ఇక సంక్షేమ పథకాలను తీసుకుంటే... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చరిత్రలో ఎన్నడూ చూడని వాటా దక్కింది కూడా మనందరి ప్రభుత్వంలోనే. డీబీటీ ద్వారా ఇచ్చిన రూ.1.4 లక్షల కోట్లలో గానీ; నాన్‌డీబీటీ ద్వారా అందే గృహనిర్మాణం, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వైయస్సార్ ఆరోగ్య ఆసరా, జగనన్న గోరుముద్ద, వైయస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న విద్యా కానుక వంటి పథకాల ద్వారా దాదాపు అంత మొత్తానికి తగ్గకుండా అందిన లబ్ధి గానీ... ఇవన్నీ ప్రజలకు విన్నవించటానికి ఈ భేరిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తోంది.

**3)** ప్రభుత్వ రాజకీయ నియామకాలు, కార్పొరేషన్ల పదవుల నియామకాలు... ఇలా రాజకీయ సాధికారితను ఇచ్చే విషయంలో కూడా అయిదేళ్ళ టీడీపీ పాలన(2014–19) వర్సెస్ మూడేళ్ళ జగన్‌గారి పాలనలో బీసీ–ఎస్సీ–ఎస్టీ–మైనార్టీలకు అంబేద్కర్, పూలే, జగ్జీవన్‌రాం, కొమరం భీమ్, మౌలానా ఆజాద్ వంటివారు కలలుగన్న పాలన కనిపిస్తోంది.

- ముఖ్యంగా రాజకీయ అధికారాన్ని పంచి ఇచ్చే విషయంలో చరిత్రలో కనీవినీ ఎరుగని సామాజిక న్యాయాన్ని 28 రాష్ట్రాల భారతదేశంలో... నంబర్ వన్ రాష్ట్రంగా ఇక్కడే చూస్తున్నాం.

**4)** బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 2014లో టీడీపీ వాగ్దానాలు... తీసుకుంటే... దాదాపు 200 వాగ్దానాల్లో 10 శాతం కూడా అమలు కాలేదు.

**5)** అదే 2019లో జగన్‌గారు ఇచ్చిన వాగ్దానాలు దాదాపు 100కి 96 శాతం అమలు అయ్యాయి.

# రాజ్యాంగ స్ఫూర్తికి అంబేద్కర్ ఆలోచనలకు ప్రతిరూపం... జగనన్న పాలన!

- మన రాజ్యాంగం ప్రియాంబుల్‌లో ఈ దేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాలను...
- అవకాశాల్లోగానీ, హోదాలోగానీ దేశప్రజలందరి మధ్య సమానత్వాన్ని పెంపొందింపజేస్తామని... మన రాజ్యాంగంలో తొలి పలుకులుగా మనకు మనం నిర్దేశించుకున్నాం.
- దేవాలయాల బోర్డుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో, నామినేటెడ్ కాంట్రాక్టుల్లో అన్ని కులాలకూ ప్రాధాన్యం ఇవ్వకుండా.... పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతారు కాబట్టి వారికి ఇంగ్లీష్ మీడియం చదువులు అందకుండా, ప్రభుత్వోద్యోగాలు తగ్గి ఔట్‌సోర్సింగ్ మీద ఆధారపడిన కాలంలో ఆ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్ వర్తింపజేయకుండా... అందులోనూ ఈ ఉద్యోగాలూ పదవులన్నింటిలోనూ మహిళలకు సగం వాటా ఇవ్వకుండా... అభివృద్ధి ఫలాలను అందరికీ పంచే విధంగా అధికార వికేంద్రీకరణ చేయకుండా... సామ్యవాదం, సమానత్వం, సమన్యాయం వంటివి కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేసి... రాజ్యాంగంలోని మొదటిపేజీకే అర్థం లేకుండా... ఇలా పరిపాలన చేసిన గత ప్రభుత్వం వల్ల ఏ సమాజాన్ని నిర్మించగలుగుతాం? ప్రజలంతా ఆలోచించాలి.

## బీసీలను తోకలు కత్తిరిస్తా.. తోలు తీస్తా అన్న చంద్రబాబు

- చంద్రబాబుకు ఎంత అహంకారం అంటే.. తమ సమస్యలు చెప్పుకోవడానికి నాయీ బ్రాహ్మణులు అమరావతికి వస్తే.. మీ తోకలు కత్తిరిస్తా.. ఏం ఎక్కువ మాట్లాడుతున్నారు? అని బెదిరిస్తారా? విశాఖలో మత్స్య కారులను తాట తీస్తా.. తోలు తీస్తా.. అని బెదిరించలేదా?
- జయహో బీసీ అనే ముందు.. బీసీలను నోటికొచ్చినట్టు మాట్లాడిన చంద్రబాబు ఆ వేదిక మీద నుంచి బీసీలకు క్షమాపణలు చెప్పారా?



- ఎస్సీ కులాల్లో పుట్టాలని ఎవరన్నా అనుకుంటారా అన్నది చంద్రబాబు మార్కు సామాజిక న్యాయం. మంచి అన్నది మాల అయితే... మాల నేనగుదును అన్నది జగన్‌గారు చెప్పిన సామాజిక న్యాయం. బీసీలంటే బ్యాక్‌బోన్ క్లాసులు అన్నది జగన్‌గారి సామాజిక న్యాయం. గిరిజన సోదరులకు ట్రైబల్ ఎడ్వైజరీ కమిటీ కూడా నియమించకుండా, రాజ్యాంగ బద్ధ బాధ్యతను కూడా పక్కనపెట్టటం చంద్రబాబు మార్కు సామాజిక న్యాయం అయితే... అధికారంలోకి రాగానే ఒక ఎస్టీ మహిళను మంత్రిని, ఉప ముఖ్యమంత్రిని చేయటం... జగన్‌గారి మార్కు సామాజిక న్యాయం. మైనార్టీలకు, ఎస్టీలకు మొక్కుబడిగా చివరి ఆరు నెలల్లో మంత్రి పదవులు ఇవ్వటం బాబు మార్కు సామాజిక న్యాయం అయితే... వారికి రెండు మంత్రి మండళ్ళలోనూ పెద్ద పీట వేయటం జగన్‌గారి మార్కు సామాజిక న్యాయం. రాజ్యాంగంలో చెప్పిన స్ఫూర్తిని, పేద వర్గాలకు న్యాయం చేయాలన్న తపనను కలిపి జగన్‌గారి మూడేళ్ల సామాజిక న్యాయ యాత్ర సాగింది. పాద యాత్ర నుంచి వచ్చిన మట్టిలోని సుగంధం, మనసులోని కట్టుబాటు కలిపి... పేద వర్గాలకు రాజ్యాధికారంలో ఎక్కడికక్కడ వాటా ఇచ్చేందుకు నిండు మనసుతో ఆయన అడుగులు వేశారు.
- మన నాయకుడు ప్రజల మధ్య 3648 కిలోమీటర్లు అడుగులు వేస్తే... ప్రజల ఆర్తి నుంచి, వారికి అందని న్యాయం నుంచి... వారి కనీస అవసరాలనుంచి పుట్టిన ప్రభుత్వం మనది. కాబట్టే, రాజ్యాంగం మొదటి పేజీలో రాసిన జస్టిస్, లిబర్టీ, ఈక్వాలిటీ, ఫ్రెటర్నిటీ అనే పదాలకు నిజమైన అర్థం చెపుతూనే గత మూడేళ్ల పాలన సాగింది.
- అంతే కాకుండా, సమాజంలో 62 శాతం ఉన్న రైతాంగానికి; 50 శాతం ఉన్న అక్కచెల్లెమ్మలకు కాస్తంత అండగా నిలిస్తే వారి జీవితాల్లో ఆర్థిక విప్లవాలు ఒక్కసారిగా రాకపోయినా మంచి మార్పులు వస్తాయని నమ్మబట్టే ఒక వైయస్సార్ రైతు భరోసా, ఒక వైయస్సార్ చేయూత, ఒక జగనన్న అమ్మ ఒడి, ఒక వైయస్సార్ ఆసరా, 31 లక్షల ఇళ్ళ పట్టాల పంపిణీ లాంటి

పథకాలు అమలు అయ్యాయి.

- ఇబ్బందికర ఆర్థిక పరిస్థితుల్ని తట్టుకుంటూ; రాష్ట్రంలో ఇంటింటా అవసరాలు తీరాలి... ఆనందాలు నిండాలి... పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాలని గతంలో కనీ వినీ ఎరుగని విధంగా సంక్షేమ పథకాలతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం మనది.

### ఇక రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఏం చెపుతున్నాయని చూస్తే...

రాజ్యాంగం మూడో పార్ట్‌లో ఆర్టికల్ 12 నుంచి 35 వరకు ఉన్న ప్రాథమిక హక్కుల్లో ఆర్టికల్ 15 ప్రకారం ఏ ఒక్క పౌరుడూ వారి కులం, మతం, ప్రాంతం వంటి కారణాల వల్ల అన్యాయానికి గురి కావటానికి వీల్లేదు. ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నేరం. అయినా విద్యాపరమైన అంటరానితనాన్ని, పాటించాల్సిందేననే వాదనలు మరో రూపంలో వినిపిస్తున్నాయి. మా పిల్లలను, మనవల్ని ఇంగ్లీష్ మీడియంలోనే చదివిస్తాం... పేద పిల్లలు మాత్రం ఇంగ్లీష్ మీడియంలో చదవటానికి వీల్లేదన్న వాదనల్లో... రూపం మార్చుకున్న అంటరానితనం బాహాటంగా కనిపిస్తోంది. దీన్ని ఎలా సమర్థించుకోగలం? ఇలాంటి రూపం మార్చుకున్న అంటరాని తనాలమీద జగన్‌గారి పాలన యుద్ధ భేరి మోగించింది.

### ఇక రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏం చెపుతున్నాయని చూస్తే...

అలాగే... రాజ్యాంగంలోని నాలుగో పార్ట్‌లో మొత్తంగా ప్రభుత్వ విధానం ఎలా ఉండాలో, ప్రభుత్వ నిర్ణయాలకు ఏం ప్రాతిపదిక కావాలో సూచిస్తోంది. అందులోని ఆర్టికల్ 38(2) ప్రకారం ఆర్థికంగా, సమాజంలో స్థాయి పరంగా ప్రజలమధ్య ఉన్న అసమానతలన్నింటినీ తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కాబట్టే సంక్షేమ పథకాలన్నింటికీ మన ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ

**జడ్జిల పదోన్నతుల్లో బీసీలను అడ్డుకుంటూ బాబు లేఖ**

- **జడ్జీల పదోన్నతుల విషయంలో బీసీలకు చంద్రబాబు అన్యాయం చేయలేదా? బీసీలు హైకోర్టులో ఉన్నత స్థానాల్లో ఉండటానికి వీల్లేదంటూ.. కేంద్ర న్యాయ శాఖా మంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు చంద్రబాబు 21 మార్చి 2017న రాసిన లేఖను స్వయానా బీసీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ ఈశ్వరయ్య బయట పెట్టలేదా? దానికి సమాధానం చెప్పకుండా... బీసీలను న్యాయమూర్తులుగా చేశానని జయహో బీసీ సభలో అబద్ధాలు చెబుతావా?**



బీసీ మైనార్టీలు; అగ్రవర్ణాల్లోని నిరుపేదలే ప్రాతిపదిక. అదీ శాచురేషన్ ప్రాతిపదికన. అంటే ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికీ...  పార్టీలూ రాజకీయాలూ లంచాలూ లేకుండా ప్రభుత్వ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనది.

- వాహనమిత్ర, వైయస్సార్ రైతు భరోసా, వైయస్సార్ పింఛన్ కానుక, వైయస్సార్ సున్నా వడ్డీ, లా నేస్తం, వైయస్సార్ నేతన్న నేస్తం, వైయస్సార్ మత్స్యకార భరోసా, జగనన్న అమ్మ ఒడి, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వైయస్సార్ ఆరోగ్య ఆసరా, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన.. జగనన్న చేదోడు, వైయస్సార్ కాపు నేస్తం, జగనన్న గోరుముద్ద, 31 లక్షల ఇళ్ళ పట్టాలు, వైయస్సార్ కంటి వెలుగు, వైయస్సార్ చేయూత, బడుల్లోనూ ఆసుపత్రుల్లోనూ నాడు-నేడు... ఇలా ఏ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి, సామాజిక తారతమ్యాలనుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో గట్టి ప్రయత్నం చేయాలన్న సంకల్పం నుంచి పుట్టినవే. రాజ్యాంగంలోని అత్యున్నతమైన ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు కూడా ఇదే చెపుతున్నాయి.

- రిజర్వేషన్లు కల్పించినా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనకబడిన వర్గాల వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనలో వైఫల్యం కనిపిస్తూనే ఉంది.  రాష్ట్ర స్థాయిలో నిరక్షరాస్యత రేటు 2011 గణాంకాల ప్రకారం 33 అయితే... ఎస్సీల్లో అది 36 శాతం; ఎస్టీల్లో అంతకంటే ఎక్కువగా 51.2 శాతం.

- స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరవాత కూడా దాదాపు 33 శాతం పేదలకు చదువుకునే అవకాశమే లేదంటే... ఉద్యోగ-ఉపాధి అవకాశాలున్న ఇంగ్లీష్ మీడియం చదువులు వీరెవరికీ అందని మానిపండ్లలా ఉన్నాయంటే...  మన రాజ్యాంగంలోని ప్రియాంబుల్‌లో, ప్రాథమిక హక్కుల్లో, ఆదేశిక సూత్రాల్లో చెప్పినవన్నీ ఎవరి కోసం అనే భావం ప్రబలుతుంది. దేశానికి స్వతంత్రం ఉండాలి. అలాగే ఒక కుటుంబానికి, ప్రతి మనిషికి తన కాళ్ళమీద తాను

నిలబడగలిగిన అవకాశాలు ఉంటేనే వ్యక్తుల స్వతంత్రానికి అర్థం లభిస్తుంది. అటువంటి పరిస్థితిని జగన్‌గారి ప్రభుత్వం ప్రతి ఒక్క కుటుంబానికీ కల్పించటానికే నవరత్నాలను అమలు చేస్తోంది.

- సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరమైన న్యాయాలు, స్వేచ్ఛలు ఒక్కటొక్కటిగా ఇచ్చాం అని గత ప్రభుత్వాలు చేసింది తక్కువ- చెప్పేది ఎక్కువగా వ్యవహారం నడిపేవి. ఈ స్వేచ్ఛలు, న్యాయాలు ఒకేసారి లభిస్తేనే అణగారిన వర్గాల స్వాతంత్ర్యానికి అర్థం ఉంటుంది. అటువంటి స్వతంత్రం కోసం ఈ రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికీ కులం మతం ప్రాంతం వర్గం పార్టీ భేధాలకు అతీతంగా మన ప్రభుత్వం సహకరిస్తూ  నవరత్నాల పాలనను అందిస్తోంది.
- ఈ క్రమంలోనే గత మూడేళ్లలో స్థిర సంకల్పంతో అడుగులు ముందుకు వేశాం. మరో 10 ఏళ్ల తరవాత, మరో 20 ఏళ్ల తరవాత... పోటీ ప్రపంచంలో మన పిల్లలు నిలబడేలా విద్యావిధానంలో కరిక్యులమ్‌తోపాటు పూర్తిగా మార్పుచేర్పులు తీసుకువస్తున్నాం. నాడూ-నేడూ కార్యక్రమం ద్వారా పాఠశాలలు మొదలు కాలేజీల వరకు అన్నింటి రూపురేఖలూ మారుస్తున్నాం. ఉన్నత విద్యలో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంటుతోపాటు, విద్యార్థుల లాడ్జింగ్ బోర్డింగ్ ఖర్చుల కోసం వసతి దీవెన అమలు చేస్తున్నాం.

**బీసీలకు అర్థం చెప్పిన జన నేత**

- **‘బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు.. దేశానికి బ్యాక్ బోన్ క్లాస్’ అని 2019 ఫిబ్రవరి 18న ఏలూరులో నిర్వహించిన బీసీ గర్జనలో స్పష్టం చేసిన సీఎం జగన్ మరోసారి ఆచరించి చూపారు.**
- **ఆ దిశగా ఈ మూడేళ్ళ కాలంలో అడుగులు పడ్డాయని గర్వంగా చెబుతున్నాం. అంతేకాక, దేశ స్థాయిలో బీసీ జన గణన జరగాలని అసెంబ్లీ తీర్మానం చేసి పంపిన ప్రభుత్వం కూడా మనదే.**

**ఈ విషయాలన్నీ వివరంగా ప్రజలకు తెలియజేస్తూ...**
**చేసిన మంచిని చెప్పే యాత్ర ఇది.**



# నవరత్నాల పాలనలో ప్రతి పథకంలోనూ సామాజిక న్యాయం!

'2014 ఎన్నికల మేనిఫెస్టోలో తెలుగుదేశం పార్టీ ఏం చెప్పిందో చూశాం. 118 వాగ్దానాలు ఇచ్చి, కనీసం 10 శాతం కూడా అమలు చేయలేదు. బీసీల విషయంలో గత ప్రభుత్వం ఏం చేసిందో ఒకటి చూస్తే.. బీసీలకు ఏటా రూ.10 వేల కోట్లు ఇస్తామన్న గత ప్రభుత్వం, ఆ 5 ఏళ్లలో మొత్తం రూ.50 వేల కోట్లు బీసీల కోసం ఖర్చు చేయాల్సి ఉండగా, నిజానికి అప్పుడు బీసీల కోసం చేసిన ఖర్చు ఆ 5 ఏళ్లలో కేవలం రూ.19,329 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది'.

## మన ప్రభుత్వంలో..:

2019లో అధికారం చేపట్టిన సీఎం శ్రీ వైయస్ జగన్, ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని పథకాలు, కార్యక్రమాల్లో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశారు.

## వైయస్సార్ పెన్షన్ కానుక

- ప్రతి నెలా ఒకటో తారీఖునే సూర్యోదయానికి ముందే ఇంటి తలుపు తట్టి ఈ పెన్షన్ అందిస్తున్నాం.
- ఈ పథకంలో మొత్తం లబ్ధిదారుల సంఖ్య 61.75 లక్షలు కాగా, వారికి ఈ 35 నెలల్లో దాదాపు రూ.50,505 కోట్లు ఇచ్చాం.
- ఇందులో బీసీ కుటుంబాలు 30.37 లక్షలు కాగా. ఎస్సీలు 10.29 లక్షలు. ఎస్టీలు 3.63 లక్షలు. మైనార్టీలు 2.31 లక్షలు.

## జగనన్న అమ్మ ఒడి

- ఇందులో 82 లక్షల పిల్లలకు 44.48 లక్షల తల్లులకు ఏటా రూ.6500 కోట్లు. వారిలో బీసీలు 19.68 లక్షలు, ఎస్సీలు 8.84 లక్షలు, ఎస్టీలు 2.86 లక్షలు, మైనార్టీలు3.07 లక్షల మంది ఉన్నారు.

**ఒక్క అమ్మ ఒడి ద్వారా ఇప్పటివరకు లబ్ధి రూ.13,023 కోట్లు.**

## వైయస్సార్ ఆసరా

- పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు ఎన్నికల నాటి వరకు (2019, ఏప్రిల్) ఉన్న రుణాలు రూ.27,163 కోట్లు. రెండో ఏడాది నుంచి నాలుగు విడతల్లో ఆ మొత్తం ఇస్తామన్నాం.
- ఆ మేరకు రెండు విడతల్లో ఇచ్చినది రూ. 12,758 కోట్లు.
- మొత్తం లబ్ధిదారులు 78.74 లక్షలు కాగా, వారిలో 38.25 లక్షల మంది బీసీలు, 16.84 లక్షలు, ఎస్టీలు 3.01 లక్షలు, మైనార్టీలు 1,69 లక్షలు.

## డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ

- పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు సున్నా వడ్డీ పథకం ద్వారా ఇప్పటి వరకు అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీ వర్తింపజేస్తూ మనందరి ప్రభుత్వం చెల్లించినది రూ. 3615 కోట్లు. ఏకంగా 1 కోటీ 02 లక్షల అక్కచెల్లెమ్మలకు ఈ పథకాన్ని వర్తింపజేశాం. 56.56 లక్షల బీసీ అక్కచెల్లెమ్మలకు; 15.69 లక్షల ఎస్సీ అక్కచెల్లెమ్మలకు; 6.25 లక్షల ఎస్టీ అక్కచెల్లెమ్మలకు; 4.45 లక్షల మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఈ పథకం వల్ల మేలు కలిగింది.

**● బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతికి ఉమ్మడి ఏపీలో, రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో అలుపెరగని పోరాటాలు చేపట్టిన కృష్ణయ్య, విద్యావంతుడైన బీద మస్తాన్‌రావులను రాజ్యసభకు ఎంపిక చేయడం ద్వారా ఆ వర్గాల వాణిని పార్లమెంట్‌లో బలంగా వినిపించి సమస్యలు పరిష్కరించాలన్నది సీఎం గారి లక్ష్యం.**

**● రెండేళ్ల క్రితం నాలుగు రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండు సీట్లను బీసీలైన పిల్లి సుభాష్ చంద్రబోస్ (శెట్టిబలిజ), మోపిదేవి వెంకటరమణ (మత్స్యకార)లకు సీఎం జగన్ కేటాయించి పెద్దల సభలో అవకాశం కల్పించారు. మూడేళ్లలో ఏపీ నుంచి ఖాళీ అయిన 8 రాజ్యసభ స్థానాల్లో సగం అంటే 4 స్థానాలను బీసీ వర్గాలకే కేటాయించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ 50% రాజ్యసభ పదవులను బీసీలకు ఇచ్చిన దాఖలాలు లేవు.**



## వైయస్సార్ చేయూత

- ఈ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల్లో ఉన్న 45–60 మధ్య వయసున్న అక్క చెల్లెమ్మలకు... ఏటా రూ.18,750 చొప్పున మనందరి ప్రభుత్వం నాలుగేళ్లలో మొత్తం రూ.75 వేలు చెల్లిస్తోంది.
- ఏకంగా 24.96 లక్షల అక్కచెల్లెమ్మలకు ఈ పథకాన్ని వర్తింపజేసి, రూ.9,180 కోట్లు ఈ మూడేళ్ళలోనే వారికి అందించాం. ఇందులో 15.35 లక్షల బీసీ అక్కచెల్లెమ్మలకు; 5.92 లక్షల ఎస్సీ అక్కచెల్లెమ్మలకు; 3.01 లక్షల ఎస్టీ అక్కచెల్లెమ్మలకు; 1.69 లక్షల మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఈ పథకం వల్ల మేలు కలిగింది.
- చేయూత డబ్బుతో వారికి నెల నెలా ఆదాయం రావాలన్న ఉద్దేశంతో, బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడమే కాకుండా, వారు వ్యాపారం చేసుకుంటే నష్టాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ పెద్ద కంపెనీలు ఐటీసీ, రిలయెన్స్, పీ అండ్ జీ, అల్లానా, హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్, అమూల్‌తో ఒప్పందాలు చేసుకున్నాం.
- డెయిరీలు, మేకల, గొర్రెల పెంపకం, రీటెయిల్ షాపుల ద్వారా ఆదాయం వచ్చేలా ఏర్పాటు చేయడం జరిగింది.

## జగనన్న విద్యా దీవెన

- పథకంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఈ మూడేళ్లలోనే రూ.7678 కోట్లు ఇవ్వగా, మొత్తం 21.55 లక్షల పిల్లలకు మేలు జరుగుతోంది.
- వీరిలో 11.64 లక్షల బీసీలు, 3.89 లక్షల ఎస్సీలు, 0.85 లక్షల ఎస్టీలు. 1.73 లక్షల మైనార్టీలు ఉన్నారు.

## జగనన్న వసతి దీవెన

- ఈ పథకంలో గత మూడేళ్లలో రూ.3,329 కోట్లతో 18.78 లక్షల పిల్లలకు ప్రయోజనం కలిగించగా,
- వీరిలో 9.03 లక్షల బీసీలు, 3.89 లక్షల ఎస్సీలు, 63.39 లక్షల ఎస్టీలు, 1.57 లక్షల మైనార్టీలు ఉన్నారు.

## జగనన్న విద్యా కానుక

- ఇందులో 47.32 లక్షల పిల్లలకు లబ్ధి. వారికి గతంలో ఏవీ సమయానికి ఇవ్వని పరిస్థితి.
- ఆ పరిస్థితి మార్చి, వారు బాగుండాలన్న తపనతో వారికి బుక్స్, షూస్, సాక్సులు, యూనిఫామ్, స్కూల్ బ్యాగ్ ఇస్తున్నాం.
- ఇందుకోసం రూ.1437 కోట్లు ఖర్చు చేస్తుండగా, వారిలో దాదాపు 80 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల పిల్లలే ఉన్నారు.

## జగనన్న గోరుముద్ద

- పిల్లల మధ్యాహ్న భోజనంలో పక్కాగా మెనూ. రోజుకో వెరైటీ.
- ఈ పథకంలో 43.26 లక్షల పిల్లలకు మేలు జరుగుతుండగా, వారిలో దాదాపు 80 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల పిల్లలే ఉన్నారు.

## వైయస్సార్ సంపూర్ణ పోషణ

- ఈ పథకంలో మొత్తం 34.20 లక్షల పిల్లలు, గర్భిణులు, బాలింతలకు మేలు జరుగుతుండగా, వారిలో వారిలో దాదాపు 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే ఉన్నారు.

**● చట్టసభల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీ బిల్లును ప్రైవేట్ బిల్లుగా రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ నేత వి.విజయసాయిరెడ్డి ద్వారా ప్రవేశపెట్టడం, తాజాగా సగం సీట్లను వారికే కేటాయించడం బీసీల అభ్యున్నతిపై సీఎం జగన్ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది.**

**సామాజిక సాధికారత అన్నది నినాదం కాదు...**
**జగనన్న పాలనలో**
**అది ఆచరిస్తున్న విధానం!**

**● శాశ్వత ఉద్యోగాలలోనూ..:**

**గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇచ్చిన శాశ్వత ఉద్యోగాలు దాదాపు 1.30 లక్షలు. వీటిలో 83 శాతం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకే ఇచ్చాం. ఈ 29 నెలల్లో మరో 2.70 లక్షల వలంటీర్ ఉద్యోగాలు, మిగిలిన ఉద్యోగాలు కలుపుకుని మన కళ్లెదుటే 6.03 లక్షల మంది ఉద్యోగాలు చేస్తూ కనిపిస్తున్నారు. సామాజిక న్యాయానికి అద్దం పడుతూ ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కనీసం 75 శాతానికి పైగా ఉద్యోగాలు ఇచ్చాం.**





## వైయస్సార్ రైతు భరోసా

- దాదాపు 52.38 లక్షల రైతుల కుటుంబాలకు లబ్ధి. ఒక్కో కుటుంబానికి ఏటా రూ.13,500 ఇస్తున్నాం. ఇందు కోసం అక్షరాలా రూ.6,750 కోట్లు ఖర్చు చేశాం.
- వారిలో బీసీలు 24.61 లక్షలు, ఎస్సీలు 5.23 లక్షలు, ఎస్టీలు 3.92 లక్షలు, మైనార్టీలు 0.81 లక్షల మంది ఉన్నారు. రైతు భరోసా ద్వారా ఇప్పటివరకు లబ్ధి రూ. 20,162 కోట్లు.

## రైతులకు సున్నా వడ్డీ పథకం

- ఇందుకోసం ఇప్పటి వరకు చెల్లించిన మొత్తం రూ.1218 కోట్లు కాగా, లబ్దిదారులు 65.64 లక్షల.
- వారిలో బీసీలు 30.80 లక్షలు, ఎస్సీలు 3.86 లక్షలు, ఎస్టీలు 1.05 లక్షలు, మైనార్టీలు .81 లక్షల మంది ఉన్నారు.

## ఉచిత పంటల బీమా

- ఈ పథకం లబ్ధి దార్లు... 31.07 లక్షలు. వైయస్సార్ ఉచిత పంటల బీమా ద్వారా ఇప్పటి వరకు చెల్లించిన మొత్తం రూ.3,788 కోట్లు.
- వారిలో బీసీలు 14.58 లక్షలు, ఎస్సీలు 1.83 లక్షలు, ఎస్టీలు 50 వేలు, మైనార్టీలు 39 వేల మంది ఉన్నారు.

## ఇళ్ల స్థలాల పట్టాలు

- ఒక ఒక యజ్ఞం మాదిరిగా చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు నెలలు కూడా కాకముందే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అందుకోసం ఒక యుద్ధమే చేశాం.

- ఈనెల 25న క్రిస్మస్. అదే రోజు వైకుంఠ ఏకాదశి. 31 లక్షలకు పైగా ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీకి శ్రీకారం. 15 రోజుల పాటు ఎమ్మెల్యేలు ప్రతి గ్రామానికి వచ్చి, వాటిని అందజేస్తారు.
- ఇళ్ళ స్థలాల పట్టాలు తీసుకోనున్న వారిలో 16.70 లక్షల మంది బీసీ, 6.37 లక్షల ఎస్సీ, 1.42 లక్షల ఎస్టీ, 2.53 లక్షల మైనార్టీ అక్క చెల్లెమ్మలు ఉన్నారు.

## వైయస్సార్ నేతన్న నేస్తం

- ఈ పథకంలో ఏటా 82 వేల కుటుంబాలకు లబ్ధి. వారికి ఈ 35 నెలల్లో రూ.577 కోట్లు ఖర్చు చేశాం. వారంతా బీసీలే.

## వైయస్సార్ మత్స్యకార భరోసా

- ఈ పథకం ద్వారా ఈ 35 నెలల్లోనే మొత్తం రూ.418 కోట్లు ఖర్చు చేయగా, లబ్ధిదారులు 1.20 లక్షలు. వారు కూడీ బీసీ కుటుంబాలే.

## జగనన్న చేదోడు

- రజకులు, నాయీ బ్రాహ్మణ సోదరులు, టైలర్లు. మొత్తం లబ్ధిదారులు 2.98 లక్షలు కాగా, వారిలో బీసీలు 2.27 లక్షల మంది ఉన్నారు.
- వారికి ఈ పథకంలో ఇచ్చిన మొత్తం రూ.584 కోట్లు.

## వైయస్సార్ వాహనమిత్ర

- ఈ పథకంలో ఇప్పటి వరకు ఈ మూడేళ్లలో రూ.770 కోట్లు సహాయం అందించటం జరిగింది. ఇలా సహాయం అందుకున్న వారిలో దాదాపు 80 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే ఉన్నారు.

### గ్రామ, వార్డు సచివాలయాలు:

**'ఈరోజు గ్రామ, వార్డు సచివాలయాల్లో దాదాపు 1.30 లక్షల శాశ్వత ఉద్యోగుల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలో 83 శాతం ఉన్నారు. ప్రభుత్వ పథకాలు నేరుగా వారి ద్వారా ప్రజలకు అందిస్తున్నాం. 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను పెట్టాం. వారి సేవలకు నిజంగా సెల్యూట్ చేయాలి. ఎక్కడా వివక్ష, రాజకీయం లేదు అర్హత ఉంటే చాలు, ఇంటి తలుపు తట్టి డబ్బు ఇస్తున్నా. దాదాపు 4 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. 2.60 లక్షల వలంటీరు, మరో 1.30 లక్షల వంది సచివాలయాల్లో పని చేస్తున్నారు. ఆ విధంగా గ్రామ స్వరాజ్యం చూస్తున్నాం.'**



## జగనన్న తోడు

- వీధుల్లో చిరు వ్యాపారులు. వారికి మేలు చేయాలని గతంలో ఏనాడూ, ఎవరూ ఆలోచించలేదు.
- పథకంలో దాదాపు 14.16 లక్షల మందికి రూ.10 వేల చొప్పున వడ్డీ లేని రుణాలు. ఆ వడ్డీ భారం ప్రభుత్వం సకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వమే రీయింబర్స్ చేస్తోంది.

